క్లుప్తంగా

నోట్‌బుక్స్ పంపిణీ



రైతుకు ఎరువుల బస్తాలు అందజేస్తున్న దృశ్యం

కుక్కునూరు : వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో డాన్ టూ డస్క్ కార్యక్రమంలో భాగంగా శనివారం మాధవరం పంచాయతీ పరిధిలోని కొత్తూరు ఫౌండేషన్‌స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్, మహిళలకు బియ్యం, నిత్యావసర వస్తువులు, దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. అంతేకాక ఓ పేద రైతుకి ఎరువు బస్తాను అందజేశారు. ఈ కార్యక్రమంలో రేగురి హనుమంతరావు ,రీజియన్ చైర్మెన్ కొండూరు రామక్రిష్ణ, జోన్ చైర్మెన్ సమయమంతుల లక్ష్మణస్వామి, కుక్కునూరు ప్రెసిడెంట్ చిన్న చంద్రమోహన్, సెక్రటరీ సోమబాబు, సభ్యులు పాల్గొన్నారు.

రామకృష్ణకు సత్కారం

లింగపాలెం : ధర్మాజీగూడెం సొసైటీ అకౌంటెంట్‌గా చిన్నం రామకృష్ణ ప్రసాద్ సొసైటీలో 35 ఏళ్ల పాటు అందించిన సేవలు ప్రశంసనీయమని సొసైటీ చైర్మన్ ఉప్పలపాటి వరప్రసాద్ అన్నారు. శనివారం పదవీ విరమణ చేసిన రామకృష్ణను చైర్మన్ వరప్రసాద్, కార్యదర్శి ప్రకాశరావు, సిబ్బంది ఘనంగా సన్మానించారు.

తాటాకిల్లు దగ్ధం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

పోలవరం రూరల్ : పోలవరం మండలం జిల్లేళ్ల గూడెం పంచాయతీ పరిధిలోని కుంకాల గ్రామంలో శనివారం తెల్లవారుజామున ఓ తాటాకిల్లు దగ్ధమైంది. గ్రామంలో సోయం సరస్వతికి చెందిన తాటాకింటికి విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించాయి. పరిసర ప్రాంత ప్రజలు మంటలు అదుపు చేసినా తాటాకిల్లు దగ్ధమైంది. ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, జెడ్పీటీసీ కలుము హేమకుమారి, సర్పంచ్ కోటం గంగాదేవి బాధితురాలిని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. తహసీల్దార్ పి.సుమతి 30 కేజీలు బియ్యం, నిత్యవసర వస్తువులు అందజేశారు.

శ్రీవారి క్షేత్రానికి పోటెత్తిన భక్తులు



భక్తులతో కిటకిటలాడుతున్న ఆలయ ప్రాంగణం

ద్వారకాతిరుమల: శ్రీవారి క్షేత్రానికి శనివారం భక్తులు పోటెత్తారు. వైకుంఠం క్యూకాంప్లెక్స్, దర్శనం క్యూలైన్లు, ప్రసాదం, టికెట్ కౌంటర్లు, అనివేటి మండపంతో పాటు తూర్పురాజగోపుర ప్రాంతం, కేశఖండనశాల ఇతర విభాగాలు భక్తులతో కిక్కిరిశాయి. ఆలయ ఆవరణలో పలు భజన మండలి సభ్యులు ప్రదర్శించిన కోలాట నృత్యాలు చూపరులను అలరించాయి.

జూదరుల అరెస్ట్

లింగపాలెం : కె.గోకవరం గ్రామంలో పేకాట స్థావరంపై పోలీసులు దాడులు చేపట్టారు. సెబ్ టాస్క్‌ఫోర్స్ సీఐ కష్ణ ధనరాజు, ఎస్సై అల్లూరయ్య తన సిబ్బందితో దాడులు చేసి పేకాట ఆడుతున్న 11మంది అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.31,150 నగదు స్వాధీనం చేసుకున్నారు.

అతిగా మద్యం సేవించి..

జంగారెడ్డిగూడెం : ఒక వ్యక్తి అతిగా మద్యం సేవించి స్థానిక బార్ అండ్ రెస్టారెంట్ ముందు మృతి చెందాడు. ఏఎస్సై ఎం.గంగాధరరావు తెలిపిన వివరాలివి. దేవరపల్లి మండలం యాదవోలుకు చెందిన కోపల్లి మంగరాజు (36) 15 ఏళ్ల క్రితం వివాహమైంది. ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. మంగరాజు మద్యానికి బానిసై అప్పుడప్పుడు ఇంటికి వస్తుండేవాడని భార్య దేవలక్ష్మి కుమారి ఫిర్యాదులో పేర్కొంది. తన కుటుంబాన్ని ఎప్పుడూ పట్టించుకోలేదని సుమారు 2 నెలల క్రితం మద్యం మత్తులో ఇంట్లోంచి వెళ్లిపోయినట్లు పేర్కొన్నారు. ఈనెల 30వ తేది సాయంత్రం అతిగా మద్యం సేవించి మృతి చెంది ఉంటాడని పేర్కొంది.

జగనన్న సురక్షతో అర్హులకు ప్రభుత్వ సేవలు



ద్వారకాతిరుమల : సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే తలారి



చింతలపూడి : ఎమ్మెల్యే ఎలీజా చేతులమీదుగా ఇలా..



బుట్టాయగూడెం : సర్టిఫికెట్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

ద్వారకాతిరుమల : అర్హులకు ప్రభుత్వ సేవలతో పాటు, సంక్షేమ పథకాలను చేరువ చేయడమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య లక్ష్యమని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. ద్వారకాతిరుమలలోని సచివాలయం -1 లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా 126 మంది లబ్ధిదారులకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే తలారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్నదే జగనన్న ఉద్దేశ్యమన్నారు. అందుకే జగనన్న సురక్ష కార్యక్రమం పేరుతో సమస్యలను జల్లెడవేసి పడుతున్నట్టు తెలిపారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలికాని రాజబాబు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, బొండాడ వెంకన్నబాబు, మండల సచివాలయాల కన్వీనర్ భోగరాజు సాయికృష్ణ, గ్రామ సర్పంచ్ కుంటం స్వర్ణలత, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉక్కుర్తి వెంకట్రావు, చిలుకూరి చంద్రం, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, రుద్ర శివాజీ తదితరులున్నారు.

ప్రజల వద్దకే పాలన

చింతలపూడి : ప్రజల వద్దకే ప్రభుత్వ పాలనను చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. చింతలపూడి మండలం, వెంకటాద్రిగూడెం గ్రామ సచివాలయం వద్ద శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సాంకేతిక కారణాలతో ప్రభుత్వ పథకాలు అందని వారికి కావల్సిన సర్టిఫికెట్లు ఉచితంగా అందచేసి లబ్ధి చేకూర్చడమే జగనన్న సురక్ష ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. జెడ్పీ సీఈఓ, మండల ప్రత్యేక అధికారి రవికుమార్ మాట్లాడుతూ వెంకటాద్రిగూడెం గ్రామ సచివాలయ పరిధిలో 681 గృహాలు ఉంటే 108 మంది నుంచి వివిధ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. వచ్చిన దరఖాస్తులు పరిశీలించి అందరికీ సర్టిఫికెట్లు ఉచితంగా అందచేస్తున్నట్లు చెప్పారు. ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకి రెడ్డి, జెడ్పీటీసీ ఎం.నీరజా సుధాకర్, ఎంపీపీ డా.రాంబాబు నాయక్, మండల సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, సర్పంచ్ ఆర్‌వీ రామారావు, వైస్ ఎంపీపీలు ఎస్ వరలక్ష్మి, గుత్తా కిషోర్, ఎంపీటీసీ కృష్ణారావు పాల్గొన్నారు. నగరపంచాయతీ పరిధిలోని సచివాలయం 1 పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులు 80 మందికి నగర పంచాయతీ కమిషనర్ ఎస్.రాంబాబు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను అందచేశారు.

జగనన్న సురక్ష ప్రజలకు వరం

బుట్టాయగూడెం : జగనన్న సురక్ష పథకం పేదలకు వరం అని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. మండలంలోని మారుమూల గ్రామమైన అంతర్వేదిగూడెంలో తొలిరోజు జగనన్న సురక్ష క్యాంప్‌ను ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష ద్వారా చిన్నచిన్న సాంకేతిక కారణాల వల్ల పథకాలు అందని వారు ఉంటే వారికి కూడా లబ్ధి చేకూర్చడం, ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లు ఇవ్వడంతోపాటు సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం సర్టిఫికెట్లను అర్హులకు అందజేశారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రమాదేవి, తహసీల్దార్ ఎస్.శారాకాంతి, ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్ జోడే సత్యదుర్గాప్రసాద్, ఎంపీపీ కారం శాంతి, వైస్ ఎంపీపీలు కుక్కల వరలక్ష్మి, గగ్గులోతు మోహన్‌రావు, ఎంపీటీసీ కె. గోవిందరాజులు, ఉపసర్పంచ్ కలపాల విసు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్‌లు పాల్గొన్నారు.

టెక్కినవారిగూడెంలో జగనన్న సురక్ష కార్యక్రమం

జంగారెడ్డిగూడెం రూరల్ : టెక్కినవారిగూడెం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఎంపీపీ కొడమ జ్యోతి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, ఉమెన్ డెవలప్‌మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ రీజనల్ చైర్మన్ వందనపు సాయిబాల పద్మ మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించడం తోపాటు, ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లను అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమం లక్ష్యమన్నారు. సర్పంచ్ గురజాల ధర్మావతి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు వామిశెట్టి హరిబాబు, ఎంపీటీసీ తానిగడప నిర్మలకుమారి ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పేదలను ఉన్నత స్థితికి చేర్చడమే జగన్ లక్ష్యం

కామవరపుకోట: పేదలను ఉన్నత స్థితికి తీసుకురావడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జెడ్పీటీసీ కిమిడి రమేష్ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందచేశారు.

పోలవరం రూరల్ : పోలవరం పంచాయతీ పరిధిలోని సచివాలయం - 2 పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి, ఐటీడీఏ పీవో జీవీవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ సుంకర వెంక రెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులకు అవసరమైన సర్టిఫికెట్లు జారీ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కలుము హేమకుమారి, తహసీల్దార్ బి.సుమతి, ఎంపీడీవో జి.శ్రీను, మండల కోఆప్షన్ సభ్యులు ఎస్‌కే చాన్ పాల్గొన్నారు.



జంగారెడ్డిగూడెం రూరల్ : టెక్కినవారిగూడెంలో సర్టిఫికెట్ల అందజేత



కామవరపుకోట : ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు



పోలవరం రూరల్ : పోలవరంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

ఉత్సాహంగా గడపగడపకు



లింగపాలెం : ధర్మాజీగూడెంలో బ్రోచర్‌ను అందిస్తున్న ఎలీజా



బుట్టాయగూడెం : పోషకాహార కిట్లను అందజేస్తున్న బాలరాజు

లింగపాలెం : ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. లింగపాలెం మండలం ధర్మాజీగూడెం సచివాలయంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఎలీజా, సర్పంచ్ కొత్తూరి మౌనిక, సొసైటీ చైర్మన్ ఉప్పలపాటి వరప్రసాద్ నాయకులతో కలసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డిని వచ్చే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ మండలపు సాయిబాబు, వైస్ ఎంపీపీ మట్టా సురేష్, ఎంపీటీసీ మేకల రాజ్యలక్ష్మి, ధర్మాజీగూడెం వైఎస్సార్ సీపీ అధ్యక్షులు మేకల రాజు, మార్కెట్ యార్డు డైరెక్టర్లు కుప్పాల రామకృష్ణ, ముత్యాల రాధాకృష్ణ, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ గెలుపు ఖాయం

కొయ్యలగూడెం : సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని పురోభివృద్ధిలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టారని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. శనివారం మంగపతిదేవిపేట గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపు ఖాయమని బాలరాజు ధీమా వ్యక్తం చేశారు. ఎంపీటీసీ తేలే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంజిమాల రామారావు, జెడ్పీటీసీ దాసరి శ్రీ లక్ష్మి, ఫుడ్ కమిషన్ సభ్యులు గంజి మాలదేవి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సంపూర్ణ పోషకాహార కిట్ల పంపిణీ

బుట్టాయగూడెం : స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గర్భిణులకు ఎమ్మెల్యే బాలరాజు చేతులమీదుగా సంపూర్ణ పోషణ కిట్‌లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, పిల్లల్లో రక్తహీనత, పౌష్టికాహార లోపాలను నివారించేలా వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ కార్యక్రమాలను సీఎం వైఎస్ జగన్ అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని బాలింతలు, గర్భవతులు సద్వినియోగం చేసుకుని ఆరోగ్య వంతులుగా ఉండాలని ఆయన కోరారు.

ఆసుపత్రి నిర్మాణ పనుల పరిశీలన

టి నరసాపురం : బొర్రంపాలెంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ అధికారులను ఆదేశించారు. మండలంలో నిర్మాణంలో ఉన్న ఆరు పడకల ఆసుపత్రిని శనివారం ఆయన పరిశీలించి నిర్మాణంపై కాంట్రాక్టర్‌తో ఫోన్లో మాట్లాడారు. ఆసుపత్రి నిర్మాణంలో జాప్యం ఎందుకు జరుగుతుందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారంలో పనులు పూర్తి చేయాలని ఆసుపత్రి నిర్మాణ కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మోరవినేని అనిల్ బాబు, సాగర్ బాబు, కొత్త ప్రకాష్ బాబు, కొనకళ్ల సర్వేశ్వరరావు, పల్లా రమేష్, గుండె పాండురంగ, కలపర్తి మునేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



బొర్రంపాలెంలో ఆస్పత్రి నిర్మాణ పనులు పరిశీలించిన ఎంపీ శ్రీధర్

పలువురికి ఎంపీ శ్రీధర్ పరామర్శ

బాధిత కుటుంబాలకు వైఎస్సార్‌సీపీతో పాటు తాను అండగా ఉంటానని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ అన్నారు. టి.నర్సాపురం మండలంలో శనివారం పలువురిని ఆయన పరామర్శించారు. సింగరాయపాలెంలో మాజీ సర్పంచ్ జెడ్పీటీసీ సామంతపూడి పెద్దమ్మ సుభద్ర ఇటీవల మృతి చెందడంతో జెడ్పీటీసీ సామంతపూడి బాల సూర్యనారాయణ రాజును, సీనియర్ నాయకులు పండు రాజులను ఆయన పరామర్శించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రం కిన్నెరసాని బ్రిడ్జి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పచ్చిపాల చిన్న శ్రీనివాసరావు, జట్ల దుర్గారావు కుటుంబ సభ్యులను తిరుమలదేవి పేటలో పరామర్శించారు. అలాగే మక్కినవారిగూడెంలో సహకార సంఘ చైర్మన్ పిన్నమనేని చక్రవర్తి నాయనమ్మ ఇటీవల మృతి చెందడంతో చక్రవర్తిని, వారి కుటుంబ సభ్యులను శ్రీధర్ పరామర్శించారు. అలాగే సామంతపూడి సూర్యనారాయణ రాజును ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా చైర్మన్ గంటా పద్మశ్రీ పరామర్శించారు.

నేడు ధ్యాన శిక్షణ తరగతులు

జంగారెడ్డిగూడెం : పట్టణంలోని శేషాద్రి నగర్ శ్రీగౌరీసుభద్ర పిరమిడ్ ధ్యాన మందిర అనుబంధ మైత్రేయ మందిరంలో ఆదివారం ఉదయం 9:30 నుంచి సాయంత్రం 4:30 వరకూ గురుపౌర్ణమి ఆత్మ జ్ఞాన ధ్యాన ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ది జంగారెడ్డిగూడెం పిరమిడ్ ట్రస్ట్ అధ్యక్ష, కార్యదర్శులు కాకి రామకృష్ణ, తటవర్తి కృష్ణ తెలిపారు. మండపేటకు చెందిన సీనియర్ పిరమిడ్ మాస్టర్ నల్లమిల్లి అనురాధ శిక్షకురాలిగా పాల్గొని వ్యాసపౌర్ణమితో పాటు అనేక ఆధ్యాత్మిక అంశాలపై శిక్షణ అందిస్తారని అన్నారు.

కార్మికుల నిరసన

జంగారెడ్డిగూడెం: స్థానిక ధర్మన్న స్మారక భవనం వద్ద ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఇఫ్టూ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శనివారం కార్మికులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇఫ్టూ రాష్ట్ర కార్యదర్శి ఈ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆగ్రాలో నిర్వహిస్తున్న దేశవ్యాప్త లేబర్ అధికారుల సమావేశంలో వివిధ రాష్ట్రాల్లో ఉన్న భవన నిర్మాణ సంక్షేమ బోర్డులలో ఉన్న 45 వేల కోట్లను కేంద్రం కుట్రపూరితంగా తీసుకోవాలని చూస్తోందన్నారు. సంక్షేమ బోర్డులను ఎత్తివేయాలని కేంద్రం పన్నుతున్న కుట్రలను నిరసిస్తూ కార్మికులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ మాట్లాడుతూ నిర్మాణ కార్మికులందరూ సంఘటితంగా ఉండి తమ హక్కులను కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆవుల పుల్లారావు, కోట శివకృష్ణ, తీయల గణేష్, తమ్మా సోమలింగ మల్లికార్జునరావు, వాసుబోయిన శ్రీను, వనపర్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా వైద్యుల దినోత్సవం

చింతలపూడి : వృత్తిని దైవంగా భావించి పేదలకు సేవ చేసినప్పుడే వైద్య వృత్తికి న్యాయం చేసినట్లు అవుతుందని లయన్స్‌క్లబ్ అధ్యక్షులు గడ్డమడుగుల రాజేష్‌నాయుడు అన్నారు. డాక్టర్స్‌డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక వైద్యులు డా బండి లక్ష్మీ ప్రసాద్, డా రామకృష్ణ, డా మణికంఠ, డా దినేష్ గుప్తా, డా భవ్య, డా త్రివిక్రమరావులను ఘనంగా సన్మానించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు భగవాన్ శంకర్, కార్యదర్శి, కేవీ శేషగిరిరావు, కోశాధికారి వాసిరెడ్డి శ్రీనివాస్, గోలి చంద్రశేఖర్‌రెడ్డి, అల్లంరాజు పవన్ కుమార్, చుండూరు అబ్బయ్య, చిక్కాల సుధాకర్, గాంధి, పక్కాల వెంకటేశ్వర్రావు పాల్గొన్నారు.

మానవత ఆధ్వర్యంలో...

మానవత ఆధ్వర్యంలో డాక్టర్స్ డేను ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు డా.రసూల్, డా.అజయ్, బండి లక్ష్మీప్రసాద్, డా.లక్ష్మణ్‌కుమార్‌లను ఘనంగా సత్కరించారు. మానవత గౌరవ డైరెక్టర్ డా.సత్యన్నారాయణ, ఛైర్మన్ ఆర్నేపల్లి అప్పారావు మానవత అధ్యక్షులు పుల్లూరి సోమశేఖరాచార్యులు, జల్లిపల్లి విశ్వేశ్వర్రావు, మన్యం సత్యకుమార్ పాల్గొన్నారు.



చింతలపూడిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులను సన్మానిస్తున్న దృశ్యం

25 మంది వైద్యులకు సత్కారం

జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు కన్నం హనుమంతరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 25 మంది డాక్టర్లను సత్కరించారు. ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ బేబీ కమలతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న మరో పదహారు మంది డాక్టర్లను సన్మానించారు. అలాగే పట్టణంలోని మరో ఎనిమిది మంది ప్రైవేటు వైద్యులను కూడా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో లయన్స్ క్లబ్ యూత్ క్యాంప్స్ జిల్లా చైర్మన్ పంతగాని వెంకన్న మాట్లాడుతూ రోగుల ప్రాణాలను కాపాడడం కోసం వైద్యులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. క్లబ్ కార్యదర్శి కొండపల్లి పండు, జిల్లా సేవ కోఆర్డినేటర్ అట్లూరి సురేష్, మెడికల్ క్యాంపు జిల్లా ఇన్‌చార్జి మద్దిపాటి నాగేశ్వరరావు, క్లబ్ నాయకులు దాసరి శేషు కుమార్, గోరంట్ల విజయరామరాజు, నంగులూరి జగత్ కుమార్ పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : కొయ్యలగూడెం మానవత శాఖ ఆధ్వర్యంలో వైద్యులను శనివారం సత్కరించారు. ఆర్‌ఎంపీ వైద్యులు కొయ్యలగూడెంకు చెందిన చిన్న సుబ్బారావు, అంకాలగూడెంకు చెందిన రమేష్, కోరుకొల్లు నాగరాజులను సత్కరించారు. ఉపాధ్యక్షులు భవిరిశెట్టి నాగేశ్వరావు, సెక్రటరీ సిద్ధార్థ, ట్రెజరర్ ఎబినేజర్ మాస్టారు, ఎం.వెంకటేశ్వరరావు, ఎస్.రామారావు, బి.మోహన్, స్వామి, మధు, ఎం.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి సీఎం జగన్ కృషి



స్థానిక హైస్కూల్‌లో అమ్మ ఒడి చెక్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

బుట్టాయగూడెం : కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది విద్యాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అమ్మ ఒడి వారోత్సవాలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మండలంలో అమ్మ ఒడి పథకంలో అర్హులైన 4920 మంది పిల్లల తల్లుల ఖాతాలో సుమారు రూ. 6 కోట్ల 39 లక్షల 60 వేల సొమ్మును నేరుగా వేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కారం శాంతి, వైస్ ఎంపీపీలు కుక్కల వరలక్ష్మి, గగ్గులోతు మోహన్‌రావు, జెడ్పీటీసీ మొడియం రామతులసి, వైఎస్సార్‌సీపీ నాయకులు అల్లూరి రత్నాజీరావు, ఆరేటి సత్యనారాయణ, సర్పంచ్‌లు తెల్లం వెంకాయమ్మ, మాల్చి వెంకన్నబాబు, బన్నే బుచ్చిరాజు, ఎంపీటీసీ సవలం కోటేశ్వరరావు, హెచ్‌ఎమ్ గంగాదేవి, ఎంఈఓ బాబూరావు తదితరులు పాల్గొన్నారు.









